# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
17-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 365

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## రాష్ట్రాల సెంటి''మంట''
# ప్రజల మధ్యనే!?

హాయిగా కలిసిపోతున్న రాజకీయ పార్టీల నేతలు

ఏకంగా డ్రగ్స్ పార్టీలు

మొయినాబాద్ ఫామ్ హౌస్ లో పాల్గొన్నది వారే

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతరాలు ప్రజల మధ్యన అని తేలిపోయింది. అవి పార్టీలకు కానీ.. పార్టీల నాయకులకు కానీ ఉండవని అర్థమవుతోంది. ఏపీలో అధికారం పార్టీకి చెందిన ఎంపీ.. తెలంగాణలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఫామ్ హౌస్ కు రావడం.. పార్టీకి హాజరు కావడం చూస్తుంటే అర్థమవుతుంది. పవన్ కళ్యాణ్ లాంటి నేత దిష్టి అని మాట్లాడితే ఓ రేంజ్ లో ఫైర్ అయ్యింది తెలంగాణ సమాజం. అంటే సెంటిమెంట్ కావాలి. కానీ ఇరు రాష్ట్రాల నేతల మధ్య స్నేహమనే సెంటిమెంట్ నడుస్తూనే ఉంటుందన్నమాట.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో



మొయినాబాద్ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ కలకలం, కాల్పుల ఘటన అనేది సంచలనంగా మారింది. జాతీయస్థాయిలో చర్చకు దారితీసింది. అయితే ఈ పార్టీకి హాజరైన 11 మంది ప్రముఖులే. అందరూ బ్యాక్ గ్రౌండ్ ఉన్నవారే. ప్రత్యేక రాష్ట్రాల సెంటిమెంట్లు, రాజకీయ వైరుధ్యాలు కలిగిన పార్టీల నుంచి వచ్చిన వీరంతా పార్టీలు చేసుకోవడం మాత్రం హాట్ టాపిక్ అవుతోంది.

- మిగతా 2వ పేజీలో



## 30 వరకు అసెంబ్లీ
# సమావేశాలు!

మధ్యలో నాలుగు రోజులు సెలవులు

20న బడ్జెట్.. నేడు, రేపు గవర్నర్ ప్రసంగంపై చర్చ

చర్చకు 18న ముఖ్యమంత్రి సమాధానం

బీఏసీ సమావేశంలో నిర్ణయం!

20 రోజులు నిర్వహించాలని కోరిన విపక్షాలు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సోమవారం బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశరావు, బీజేపీ సభ్యుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం సభ్యుడు కౌసర్ మొహిద్దీన, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరలు పాల్గొన్నారు.

- మిగతా 2వ పేజీలో


## నందినీ సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

ఈ పురస్కారానికి 'అనిమేష' కవితా సంకలనం ఎంపిక

సిధారెడ్డితోపాటు 24 మంది రచయితలకు కేంద్ర సాహిత్య అవార్డులు

నందిని సిధారెడ్డికి మంత్రి జూపల్లి, కేసీఆర్, జగన ప్రభృతుల అభినందనలు

ప్రముఖ తెలంగాణ కవి, తెలంగాణ ఉద్యమ కారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన నందినీ సిధారెడ్డికి 2025 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. కరోనా సమయంలో సమాజంలో నెలకొన్న స్థితిగతులు, ప్రజల దుస్థితి, ఆవేదన, మానవీయ కోణాలను వ్యక్తీకరిస్తూ ఆయన రాసిన 'అనిమేష' కవితా సంకలనాన్ని ఈ పురస్కారం వరించింది. 'నాగేటి సాలల్ల నా తెలంగాణ, నవ్వేటి బతుకులు నా తెలంగాణ' అని ఆలాపించిన



2లో

## రాజ్యసభకు మందకృష్ణ మాదిగ!



- బిజెపి అనూహ్య నిర్ణయం
- తెలంగాణలో గెలుపు కోసం భారీ వ్యూహం
- గతంలో బీసీ నేత ఆర్ కృష్ణయ్య కు ఛాన్స్
- ఈసారి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడుకు..

బిజెపి ఒక అనూహ్య నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏపీ నుంచి ఖాళీ కాబోయే రాజ్యసభ పదవి నుంచి పార్టీ తరఫున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను పంపించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా జూన్లో 70 మంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో ఏపీ నుంచి నలుగురు ఉన్నారు. అయితే ఈ నాలుగు పదవులు కచ్చితంగా కూటమి ఖాతాలో పడతాయి. బిజెపికి ఒక రాజ్యసభ పదవి కేటాయిస్తారని తెలుస్తోంది.

క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో:

అలా ఆ స్థానంలో మందకృష్ణ మాదిగకు ఛాన్స్ ఇస్తారని సమాచారం. తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి కోసం బిజెపి ఈ నిర్ణయానికి వచ్చినట్లు కూడా తెలుస్తోంది.

- మిగతా 2వ పేజీలో





## ప్రత్యూష కేసులో కీలక మలుపు

నాంపల్లి కోర్టులో లొంగిపోయిన సిద్ధార్థరెడ్డి

అమెరికా నుంచి వచ్చి కోర్టులో సరెండర్

## నీటి వివాదంపై సీఎం మౌనం ఎందుకు?

రేవంత్‌రెడ్డిని ప్రశ్నించిన హరీష్‌రావు

నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం

గోదావరి జలాలపై ఏపీ కన్ను పడిందని వ్యాఖ్య

## రాజ్యసభలో ఎల్‌పీజీపై
# మాటల యుద్ధం

అధికారవిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం

గ్యాస్ కొరతకు కేంద్రం బాధ్యత అన్న ఖర్గే

సంక్షోభంలోనూ రాజకీయం చేస్తోందని నడ్డా విమర్శ

పశ్చిమాసియా స్థితులపై ముందస్తు చర్యలేమీ లేవన్న ఆరోపణ

చిన్న వ్యాపారాలు, హోటళ్లపై ప్రభావం

బుకింగ్ నిరీక్షణ సమయం పెంపుపై ఆందోళన

కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్రం

జీరో అవర్‌లో హాట్‌టాపిక్‌గా మారిన అంశం

న్యూఢిల్లీ, మార్చి 16: దేశంలో వంటగ్యాస్ (ఎల్‌పీజీ) కొరత అంశం రాజ్యసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది.

2లో

# ఆరని చిచ్చు

2లో

కొనసాగుతున్న ఇరాన-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం

దుబాయి ఎయిర్‌పోర్టు వద్ద ఆయిల్ ట్యాంకర్ ధ్వంసం

- తాత్కాలికంగా విమానాల నిలిపివేత
- సౌదీ చమురుక్షేత్రాలపైకి ఇరాన డ్రోన్లు
- యూఏఈలో క్షిపణి పేలి ఒక వ్యక్తి మృతి
- ఇరాన వాయుసేనలో 85 శాతం ధ్వంసం చేశాం: ఇజ్రాయెల్
- చబ్బహార్ పోర్టుపై అమెరికా వైమానిక దాడులు



**క్రైమ్ మిర్రర్:** పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించటం లేదు. ప్రపంచంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయంగా పేరొందిన దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఉన్న ఓ ఇంధన ట్యాంకర్‌పై సోమవారం ఉదయం డ్రోన దాడి జరగటంతో భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఎయిర్‌పోర్టు అధికారులు కొన్ని గంటలపాటు విమాన సర్వీసులను నిలిపివేసిన అనంతరం పునరుద్ధరించారు. మరోవైపు, యూఏఈపై ఇరాన జరిపిన క్షిపణి దాడిలో ఓ వాహనం ధ్వంసమైంది. ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు.



# అసెంబ్లీలో తెలంగాణ తల్లి విగ్రహం

- ఆవిష్కరించిన నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- 'జయ జయహే తెలంగాణ'తో సమావేశాలు ప్రారంభం
- శాసనసభలో తొలిసారి 'వందేమాతరం' గేయాలాపన
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల రాకతో కళకళలాడిన ప్రాంగణం
- నేటి నుంచి టౌనహాల్‌లో శాసనమండలి సమావేశాలు
- ఒకే ప్రాంగణంతో రెండు సభలతో కోలాహలం

రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో మరో నూతన ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రభుత్వం 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసింది. సోమవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు.


# రాజ్యసభకు మందకృష్ణ మాదిగ!

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆర్ కృష్ణయ్య లాంటి బీసీ నేతకు రాజ్యసభకు పంపింది బిజెపి. ఇప్పుడు మందకృష్ణ మాదిగను పంపించడం ద్వారా మాదిగల మద్దతు కూడగట్టాలని చూస్తోంది.

**మాదిగలు అధికం..**

తెలంగాణలో మాదిగ సామాజిక వర్గం అధికం. ఎస్సీల్లో సింహభాగం అదే సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. మొన్ననే ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ జరిపింది. దీంతో మందకృష్ణ మాదిగ బిజెపి నాయకత్వానికి మరింత దగ్గరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏకంగా మందకృష్ణ మాదిగను ఆత్మీయంగా ఆలింగడం చేసుకున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఎస్సీ వర్గీకరణ కోసం దశాబ్దాలుగా పోరాడుతూ వచ్చారు మందకృష్ణ మాదిగ. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను ఒకటి రెండు కులాలు మాత్రమే అనుభవిస్తున్నాయని చెప్పి ఆ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. దీనిని గుర్తించింది బిజెపి నాయకత్వం. ఏపీలో తెలుగుదేశం సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండేది. ప్రస్తుతం ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదించింది కేంద్రం. దీంతో మరింత దగ్గర అయ్యారు బిజెపి నాయకత్వానికి మందకృష్ణ మాదిగ.



**గెలుపు,ఓటములు పై ప్రభావం..**

తెలంగాణలో మాదిగ సామాజిక వర్గం అధికం. అక్కడ ఎక్కువగా మాదిగలు ఉంటారు. దాదాపు 70, 80 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలరు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావాలనుకుంటుంది భారతీయ జనతా పార్టీ. అందుకు ఏ అవకాశం వచ్చినా విడిచి పెట్టే ఛాన్స్ లేదు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణతో మాదిగల మనసు గెలుచుకుంది. ఇప్పుడు అదే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు పదవి ఇస్తే మరింత ఉపయోగం అని భావిస్తోంది. కేవలం తెలంగాణలో మాత్రమే కాదు.. ఏపీలో సైతం మాదిగల తో పాటు ఎస్సి ఉప కులాలను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకే బిజెపి రాజ్యసభ ప్రతిపాదనను చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**సామాజిక వర్గ మద్దతు కోసం..**

మొన్నటికి మొన్న బీసీ నేత ఆర్ కృష్ణయ్యకు రాజ్యసభ పదవి ఇచ్చింది భారతీయ జనతా పార్టీ. అంతకుముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే కృష్ణయకు రాజ్యసభ చాన్స్ ఇచ్చింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ కృష్ణయ్యతో రాజీనామా చేయించి.. ఉప ఎన్నిక వచ్చేలా చేసింది. అలా కృష్ణయ్య మళ్ళీ బిజెపి ద్వారా రాజ్యసభకు ఎంపిక కావడం గమనార్హం. ఇప్పుడు మందకృష్ణ మాదిగను రాజ్యసభకు పంపించడం ద్వారా ఎస్సీ ఉప కులాలను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది బిజెపి. అయితే బిజెపి పెద్దల విన్నపాన్ని సీఎం చంద్రబాబు కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. అతి త్వరలో అధికారిక ప్రకటన కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# రాష్ట్రాల సెంటి"మంట" ప్రజల మధ్యనే!?

**గతంలో కూడా వివాదం..**

ఈ పార్టీ జరిగింది బిఆర్ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో. ఇదే ఫామ్ హౌస్ లో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగ కాంతారావును పార్టీ మారాలని ప్రలోభ పెట్టిన వ్యవహారం ఒకటి వెలుగులోకి వచ్చింది. మరోసారి అదే రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో ఈ డ్రగ్స్ తో పాటు కాల్పుల కలకలం చోటుచేసుకుంది. అయితే ఈ పార్టీకి ఏపీకి చెందిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ హాజరయ్యారు. ఆయన తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీ. గులాబీ పార్టీతో తెలుగుదేశం పార్టీ విభేదిస్తుంది. కానీ రోహిత్ రెడ్డి ఆహ్వానం మేరకు వెళ్లారు మహేష్ యాదవ్. ఇక పైలట్ రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డి వ్యాపారాలు చేస్తుంటారు. అయితే కాల్పులుకు సంబంధించిన.. అక్కడ పేలిన తుపాకీ రితేష్ రెడ్డి పేరు మీద ఉండడం విశేషం.

**ఆ 11 మంది వీరే..**

మొత్తం ఈ పార్టీకి 11 మంది హాజరయ్యారు. పోలీసులకు పట్టుపడ్డారు. మొరవినేని రమేష్, వరమాచినేని శ్రావణ్ కుమార్, నమిత్ శర్మ, నల్లప్పనేని విజయకృష్ణ, కౌశిక్ రవి, తిరువీధుల అర్జున్ రెడ్డి, సిలువేరు శరత్ కుమార్, ప్రియాంక రెడ్డి.. ఈమె ఫిలిం నగర్ కు చెందిన డాక్టర్. వీరంతా హై ప్రొఫైల్ కలిగిన వ్యక్తులు. ప్రముఖ వ్యాపారులతో పాటు వాణిజ్య వేత్తలుగా రాణిస్తున్న వారే. అయితే పక్కా వ్యూహంతోనే వీరంతా పట్టుబడినట్లు తెలుస్తోంది. అయితే ప్రత్యేక రాష్ట్రం సెంటిమెంటు రగిలించే గులాబీ పార్టీ మాజీ ఎమ్మెల్యేతో ఒక తెలుగుదేశం పార్టీ ఎంపీ జతకట్టడం అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతుంది. ప్రజల వరకు ప్రత్యేక అనే భావన ఉంది. అదే రాజకీయ పార్టీల నేతల విషయానికి వచ్చేసరికి సెంటిమెంట్ లేదు.. కనిపించదు కూడా.

## నీటి వివాదంపై సీఎం మౌనం ఎందుకు?

హైదరాబాద్: నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడిన హరీశ్‌రావు, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాను ఈ అంశాన్ని ప్రస్తావించిన తర్వాతే ప్రభుత్వం లేఖలు విడుదల చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి హక్కుల కోసం మాజీ సీఎం కేసీఆర్ నిరంతరం పోరాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కృష్ణా నదీ జలాల పునర్విభజనను సాధించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని చెప్పారు.

# అసెంబ్లీలో తెలంగాణ తల్లి విగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు గవర్నర్.. శాసనసభ ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల సమావేశాలను తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తో ప్రారంభించి.. జాతీయ గీతం 'జనగణమన', జాతీయ గేయం 'వందేమాతరం'ను ఆలపించారు. అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం గేయాన్ని విధిగా ఆలపించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన జారీ చేసిన నేపథ్యంలో శాసనసభలో ఆ గేయాన్ని ఆలపించారు. ఇక తొలిరోజు సమావేశాల ముగింపు కూడా 'జయ జయహే తెలంగాణ' గీతాలాపనతోనే ముగిసింది. కాగా, బడ్జెట్ సమావేశాల తొలిరోజు శాసనసభ ప్రాంగణం కళకళాడింది. రాష్ట్ర గవర్నర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన శివప్రతాప్ శుక్లా మొదటిసారి అసెంబ్లీలోకి అడుగు పెట్టడం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా ఒకే ప్రాంగణానికి రావడంతో కోలాహలంగా కనిపించింది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించగా.. తొలిరోజు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా అసెంబ్లీ సమావేశ మందిరంలో కూర్చున్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు 1985లో నిర్మించిన కొత్త అసెంబ్లీ భవనంలో, ఆంధ్రప్రదేశ అసెంబ్లీ సమావేశాలు పాత అసెంబ్లీ భవనం(హెరిటేజ్ భవనం, టౌనహాల్)లో జరిగేవి. అయితే 2017లో ఏపీ అసెంబ్లీ వెలగపూడికి తరలిపోవడంతో పాత భవనం ఖాళీగా ఉండిపోయింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక శాసన సభ, శాసనమండలి సమావేశాలను ఒకే ప్రాంగణంలో నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో టౌనహాల్‌కు మరమ్మతులు చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ప్రస్తుతం భవనం తళతళ మెరిసిపోతోంది. మంగళవారం నుంచి ఇదే భవనంలో శాసనమండలి సమావేశాలు జరగనున్నాయి. శాసనసభ సమావేశాలు ఎప్పటిలాగే 1985లో నిర్మించిన భవనంలోనే కొనసాగనున్నాయి. అయితే.. రెండు సభలకు కలిపి ఉమ్మడి లాబీలు ఉండడంతో ఇకపై లాబీలు కళకళలాడనున్నాయి. 119 మంది ఎమ్మెల్యేలు, 40 మంది ఎమ్మెల్సీలు, అధికారులతో అసెంబ్లీ ప్రాంగణమంతా కోలాహలంగా మారనుంది. సోమవారం కూడా ఉభయ సభల సభ్యులు తరలి రావడంతో సందడిగా కనిపించింది.

# 30 వరకు అసెంబ్లీ సమావేశాలు!

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్ సమావేశాలను కనీసం 20 రోజులపాటు నిర్వహించాలని విపక్ష సభ్యులు కోరారు. అయితే, ఈ నెల 30వ తేదీతో సమావేశాలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. 16వ తేదీన సమావేశాలు మొదలవగా.. 30 వరకు అంటే 14 రోజుల వ్యవధి ఉంటుంది. ఇందులో రెండు ఆదివారాలు, రెండు పండుగ సెలవులు ఉన్నాయి. 17న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ ఉంటుంది. 18న ఈ చర్చకు సీఎం రేవంత రెడ్డి సమాధాన మిస్తారు. 19న ఉగాది పర్వదినం. 20న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 21న రంజాన, 22న ఆదివారం సెలవు ఉంటాయి. 23 నుంచి బడ్జెట్ పద్దులపై చర్చ ఉంటుంది. కోర్ అర్బన విలీన బిల్లు, మూసీ, గిగ్ వర్కర్ల బిల్లులపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. 30న ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు.

**పనిదినాలు పెంచాలి: విపక్షాలు**

అసెంబ్లీ పని దినాలు పెంచాలని కోరినట్లు బీఆర్ఎస్ నేత హరీశరావు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 30 వరకే అసెంబ్లీని నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని, అందులో రెండు ఆదివారాలు, పండగలు పోతే ఎన్ని రోజులు నడుపుతారని ప్రశ్నించారు. ఆదివారాల్లో కూడా సభను నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. మంగళవారం నాటి సమావేశాల షెడ్యూల్‌లో ప్రశ్నోత్తరాల సమయం లేకపోవడంపై ప్రశ్నించినట్లు చెప్పారు. 19 అంశాలపై అసెంబ్లీలో చర్చ చేపట్టాలని కోరినట్లు వెల్లడించారు. సమావేశాలను ఏప్రిల్ 20 వరకు కొనసాగించాలని బీజేపీ తరఫున కోరినట్లు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బీజేపీ తరఫున 21 అంశాలను చర్చకు ప్రతిపాదించినట్లు చెప్పారు. కనీసం 20 రోజులైనా సమావేశాలను నిర్వహించాలని సీపీఎం నేత కూనంనేని సాంబశివరావు తెలిపారు. గరిష్టంగా 8 రోజులు కూడా సమావేశాలు జరిగే అవకాశం లేదని అన్నారు.

# ఆరని చిచ్చు

యూఏఈ ఎమిరేట్స్‌లో ఒకటైన ఫుజైరాలోని చమురుకేంద్రంపై జరిగిన డ్రోన దాడిలో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. సౌదీ అరేబియాపైనా ఇరాన విరుచుకుపడింది. ఆ దేశంలో ప్రధాన చమురు కేంద్రాలకు నెలవైన తూర్పు ప్రాంతం లక్ష్యంగా పెద్ద సంఖ్యలో డ్రోన్లను ప్రయోగించింది. వెల్లువలాగా డ్రోన్లు వచ్చాయని, 35 డ్రోన్లను తాము అడ్డుకున్నామని సౌదీ అరేబియా ప్రకటించింది. తమ భూభాగం మీదికి కూడా ఇరాన డ్రోన్లను పంపించిందని ఇజ్రాయెల్ వెల్లడించింది. తాము సైతం ఇరాన మీద దాడులు కొనసాగించామని తెలిపింది. రాజధాని టెహ్రానలో పలు చోట్ల పేలుళ్లు జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. ఇరాన వాయుసేనలో 85 శాతాన్ని ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ మిలిటరీ ప్రతినిధి వెల్లడించారు. ఇరానలోని చబ్బహార్ స్వేచ్ఛా వాణిజ్య జోన సమీపంలోని కొండల వద్ద ఉన్న సైనిక కేంద్రాలపై అమెరికా యుద్ధవిమానాలు దాడులు జరిపినట్లుగా అల్‌జజీరా వార్తాసంస్థ వెల్లడించింది. చబ్బహార్ పోర్టు ఇరానకు వ్యూహాత్మకంగా కీలకమైనది. హొర్ముజ్ జలసంధి మీదుగా వెళ్లకుండానే హిందూ మహాసముద్రంలోకి వెళ్లటానికి అవకాశం కల్పిస్తుంది. ఈ పోర్టు మీద ఉన్న షాహిద్ బెహెస్తి టర్మినల్ నిర్వహణకు సంబంధించి ఇరాన-భారత మధ్య 2024 మే నెలలో పదేళ్ల ఒప్పందం కుదిరింది. లెబనానపై ఇజ్రాయెల్ సోమవారం కూడా దాడులు కొనసాగించింది. ఆ దేశ రాజధాని బీరూట్‌లో పలు భవనాలపై బాంబులు కురిపించింది. ఇవన్నీ ఇరానకు సంబంధించిన హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూపునకు సంబంధించినవని ఇజ్రాయెల్ పేర్కొంది. బీరూట్‌తోపాటు దక్షిణ లెబనానలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు ఖాళీ చేసి వెళ్లాలని హెచ్చరించింది. దాడుల్లో సోమవారం ఏడుగురు మరణించారు. గత రెండు వారాల వ్యవధిలో దాదాపు 8 లక్షల మంది లెబనాన ప్రజలు తమ ఇళ్లను వదిలిపెట్టి వెళ్లిపోయారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తలకిందులవుతోంది. పలు దేశాల్లో ఇంధనం, ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయి. పేద దేశాల్లో ఆహార కొరత తీవ్రమవుతోంది.

## రాజ్యసభలో ఎల్‌పీజీపై మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తిన ఖర్గే, పశ్చిమా సియాలో నెలకొన్న సంక్షోభం ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. సరైన ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే వంటగ్యాస్ కొరత సమస్య తలెత్తేది కాదని పేర్కొన్నారు. ఈ పరిస్థితి దేశంలోని అనేక రంగాలపై ప్రభావం చూపుతోందని, చిన్న వ్యాపారులు, హోటల్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్యాస్ కొరత కారణంగా అనేక ప్రాంతాల్లో సామూహిక వంట కార్యక్రమాలు కూడా దెబ్బతిన్నాయని ఖర్గే అన్నారు. అయోధ్యలో భక్తులకు అందించే అన్నప్రసాదం 'రామ్ రసోయి' కార్యక్రమాలపైనా ప్రభావం పడిందని తెలిపారు. ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్‌కు నిరీక్షణ సమయాన్ని పెంచడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరిగిందని ఖర్గే విమర్శించారు. దీంతో ప్యానిక్ బుకింగ్ పెరిగి సమస్య మరింత తీవ్రంగా మారిందని పేర్కొన్నారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా ఖండించారు. సంక్షోభ సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొడుతోందని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభానికి భారత్‌కు సంబంధం లేదని, ప్రభుత్వం పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంటోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ చేస్తూ ఓ కాంగ్రెస్ నాయకుడు పట్టుబడ్డారని నడ్డా ఆరోపించారు. ప్రజలకు అండగా నిలవాల్సిన సమయంలో కాంగ్రెస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి ఇప్పటికే లోక్‌సభలో చమురు, వంటగ్యాస్ అంశాలపై విపులంగా వివరణ ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. అయితే ఆ వివరణను కాంగ్రెస్ సభ్యులు వినిపించుకోలేదని విమర్శించారు.

## ప్రత్యూష కేసులో కీలక మలుపు

హైదరాబాద్, మార్చి 16: తెలుగు సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాల క్రితం సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు గుడిపల్లి సిద్ధార్థరెడ్డి సోమవారం నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. అమెరికా నుంచి వచ్చిన ఆయన కోర్టు ముందు హాజరై సరెండర్ అయ్యాడు.

**సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత లొంగుబాటు**

ఈ కేసులో సిద్ధార్థరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించింది. హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను సుప్రీంకోర్టు సమర్థిస్తూ నాలుగు వారాల్లో పోలీసుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన కోర్టులో హాజరై లొంగిపోయారు.

**2002లో సంచలనం**

2002 ఫిబ్రవరి 23న సినీ నటి ప్రత్యూష మృతి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపింది. కూల్‌డ్రింక్‌లో పురుగుమందు కలిపి తాగిన ఘటనలో ఆమె తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మరణించింది. అదే సమయంలో విషం తీసుకున్న సిద్ధార్థరెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు.

**ప్రేమ వ్యవహారం నేపథ్యం**

ప్రత్యూష ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో సిద్ధార్థరెడ్డితో ప్రేమలో పడింది. ఆమె హీరోయిన్‌గా సినీ రంగంలో రాణిస్తున్న కాలంలో సిద్ధార్థరెడ్డి ఇంజనీరింగ్ చదువుతున్నాడు. తర్వాత వారి మధ్య విభేదాలు తలెత్తినట్లు విచారణలో వెల్లడైంది.

**సీబీఐ విచారణ**

ఈ ఘటనపై సీబీఐ విచారణ జరిపి సిద్ధార్థరెడ్డిపై భారతీయ శిక్షాస్మృతిలోని 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ), 309 (ఆత్మహత్యాయత్నం) సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. అనంతరం ఆయనపై ఛార్జిషీట్ దాఖలు చేసింది.

## నందినీ సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

ప్రజా కవి నందిని సిధారెడ్డితోపాటు 24 భాషల రచయితలకు పురస్కారాలు ఇవ్వాలని గతేడాది డిసెంబరులో కేంద్ర సాహిత్య అకాడమీ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆమోదించింది. డజనకు పైగా కవితాసంపుటాలు, పలు గేయాలు, సాహితీ గ్రంథాలను రచించిన సిధారెడ్డి.. సిద్దిపేట జిల్లా బందారం గ్రామంలో 1955లో జన్మించారు. ఆధునిక కవిత్వంలో వాస్తవికత-అధివాస్తవికత అన్న అంశంపై ఉస్మానియా యూనివర్శిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా రిటైరయ్యారు. భూమి స్వప్నం, సంభాషణ, ప్రాణహిత కవితా సంకలనాలు కవిగా ఆయనకు మంచి పేరు తెచ్చాయి. తెలంగాణ రచయితల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉన్న సిధారెడ్డికి ఈ నెల 31న జరిగే కేంద్ర సాహిత్య అకాడమీ సాహిత్య ఉత్సవాల్లో రూ. లక్ష నగదు, తామ్ర పతాకం బహూకరిస్తారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారానికి సిధారెడ్డి కవితా సంకలనం ఎంపిక చేసిన న్యాయనిర్ణేతల బృందంలో ప్రముఖ రచయితలు మధురాంతకం నరేంద్ర, కోయి కోటేశ్వరరావు, ఎన్ గోపీ ఉన్నారు. కేంద్ర సాహితీ పురస్కారానికి ఎంపికైన సిధారెడ్డికి, తెలంగాణ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెండు తెలుగు రాష్ట?్రల మాజీ సీఎంలు కేసీఆర్, వైఎస్ జగన అభినందనలు తెలిపారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన జూలూరు గౌరీశంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇక కేంద్ర సాహిత్య అకాడమీ నుంచి 2025 సంవత్సరానికి 8 కవితా సంకలనాలు, 4 నవలలు, 6 కథా సంకలనాలు, 2 వ్యాస సంపుటాలు, ఒక సాహితీ విమర్శ, ఒక జీవిత చరిత్ర, 2 స్మారక రచనలకు అవార్డులు లభించాయి. ఈ అవార్డుకు ఎంపికైన ప్రముఖ రచయితల్లో బెంగాలీ రచయిత ప్రసూన్ బందోపాధ్యాయ, ఆంగ్ల రచయిత- విదేశాంగ శాఖ మాజీ అధికారి నవతేజ్ సర్నా, హిందీ రచయిత్రి మమతా కాలియా, మలయాళీ రచయిత ఎన్ ప్రభాకరన్, తమిళ రచయిత తమిళ సెల్వన్ ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

### దూది వెంకటాపురం, రేణిగుంట గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్

### సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలి...

### రేణికుంట మండల పరిషత్ ప్రైమరీ స్కూలు సందర్శన...

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**చౌటుప్పల్,మార్చి 16, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా,రాజాపేట మండలం లోని దూది వెంకటాపురం,రేణికుంట గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. సోమవారం రాజాపేట మండలం దూదివెంకా టాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా గ్రామస్థులు సహకరించాలని కోరారు. గ్రామ సమస్యలను గ్రామ సభలోనే చర్చించి పరిష్కరించన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రాజా పేట మండలంలోని రేణికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ ను ఆయన సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన భోజనం అందించాలన్నారు . పిల్లలకు పరిశుభ్రంగా, పోషకాహారంతో కూడిన ఆహారం అందించాల్సిన అవసరం ఉందని పాఠశాల సిబ్బందికి సూచించారు. మంచి నీటి సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రాజాపేట మండలం రేణికుంట గ్రామం లో నర్సరీని సందర్శించి అక్కడ మొక్కల పెంపకం, సంరక్షణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలను సక్రమంగా పెంచి గ్రామాలలో విస్తృతంగా నాటే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని,ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అనంతరం రాజా పేట మండలంలోని రేణికుంట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు . గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను త్వరితగతిన అందించాలన్నారు .మార్చి 31తేది లోపు వంద శాతం ఇంటి పన్నును వసూల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ సెక్రెటరీ కిషన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### సమాజ అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషిస్తారు.. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**బాలానగర్, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భగత్ సింగ్ పార్క్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ వేడుకలకు 800కి పైగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనా ప్రతి మహిళకు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సొంత నిధులతో చీరలను బహుకరించారు. మహిళలు ఉత్సాహభరితంగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబాన్ని సమర్థంగా నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహిళల శక్తి దేశ అభివృద్ధికి పునాది అని చెప్పిన ఆయన, మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఎంతో సహాయపడుతున్నాయని, ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. కార్యక్రమ నిర్వాహకుడు పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఫతేనగర్ ప్రాంతంలోని మహిళల అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. మహిళలు సమాజంలో గొప్ప స్థానం సంపాదించాలి, వారికి అవసరమైన అవకాశాలు కల్పించేందుకు నాయకులు ముందుకు రావాలని ఆయన అన్నారు. మహిళల శక్తి సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని, మహిళలు శక్తివంతంగా ఎదిగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా వినోదాత్మక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమం అంతటా మహిళల ఉత్సాహం, ఐక్యత ప్రత్యేకంగా కనిపించింది. చివరిగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఫతేనగర్ ప్రాంతంలో ఈ వేడుకలు మహిళలకు ప్రేరణగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.



## నూతన విద్యుత్ స్తంభాలు, లైట్లు గోపాల్ నగర్ నూతన పార్కు చుట్టుపక్కల ఏర్పాటు చేయాలి

### డీఈ స్వప్న కి వినతి పత్రం అందించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నేత గాదె శివ

**కూకట్ పల్లి, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, గోపాలనగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నేత గాదె శివ జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ డీఈ స్వప్న రాజు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గోపాలనగర్ పార్కు చుట్టుపక్కల నూతన స్తంభాలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్ఎంఆర్ వినయ్ నుంచి గోకుల్ ప్లాట్స్ వరకు, ఎస్ఎంఆర్ వినయ్ నుంచి ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ వరకు సుమారు ఒక కిలోమీటర్ పొడవునా నూతన స్తంభాలు ఏర్పాటు చేసి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంతాల్లో చీకటి ఎక్కువగా ఉండడంతో ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ డీఈ స్వప్న రాజు అవసరమైన ఎస్టిమేషన్ సిద్ధం చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఒక నెలలోగా నూతన స్తంభాలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కెపిహెచ్బీ డివిజన్ ఉ వసంత నగర్ డివిజన్లలో అడిగిన వెంటనే ప్రతి కాలనీలో కూడా వీధిలైట్ల ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించినందుకుగాను జిహెచ్ఎంసి డిఈ కి యువనేత గాదే శివ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ గ్రీవెన్స్ డేలో ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిశీలన

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన, సుమారు 30 మంది బాధితులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి ప్రత్యక్షంగా వివరించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులతో సహా, పలు అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజలు తెలిపిన సమస్యలను జిల్లా ఎస్పీ పవార్ విని, సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో, ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా కొలిమి శివ ప్రసాద్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా కార్యదర్శిగా కొలిమి శివ ప్రసాద్ నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఐక్యం చేస్తూ తెలంగాణ పునర్ నిర్మాణం కోసం పని చేయాలని, గతంలో చేవెళ్ల మండంలో యూత్ లీడర్ గా పని చేసిన కొలిమి శివప్రసాద్ మంచి పేరు తెచ్చుకున్నారని భవిష్యత్తులో ఇంకా మరిన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు.

## స్నేహానికి మరో పేరు సీఎం రేవంత్ రెడ్డి - - వేం నరేందర్ రెడ్డి మిత్రత్వం

### రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 16:** స్నేహానికి మరో పేరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వేం నరేందర్ రెడ్డి ల మిత్రత్వమని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నీలం మధు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడానికి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి నీలం మధు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు.రాజకీయాల్లో ఎన్నో సంవత్సరాలుగా వివిధ పార్టీల్లో పనిచేస్తూ, స్నేహభావంతో ప్రజలకు సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారని నీలం మధు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వేం నరేందర్ రెడ్డిల మధ్య ఉన్న స్నేహ బంధం ఎంతో గొప్పదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్ద సముద్రం లాంటిదని, సమయం వచ్చినప్పుడు పదవులు మరియు అవకాశాలు వాటంతట అవే దరిచేరుతాయని తెలిపారు. దానికి ప్రత్యక్ష ఉదాహరణగా వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడమేనని అన్నారు.ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల్లో, ముఖ్యంగా మైనారిటీ వర్గాలలో బలంగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నీలం మధు అన్నారు. రానున్న పది సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్, బి జె పి పార్టీలు ఎన్ని కుతంత్రాలు చేసినా తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా నిలుస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా క్రియాశీలక కార్యకర్తలతో ముందుకు సాగుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ నాయకుల్లో విభేదాలు ఉన్నప్పటికీ అవసరమైనప్పుడు అందరూ ఏకమయ్యే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని నీలం మధు తెలిపారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు

### దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో త్రాగునీటి కొరతను తీర్చిన బొంగునూరి కిషోర్ రెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన డబల్ బెడ్ రూమ్ ప్రజలు

**కుత్బుల్లాపూర్, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గండి మైసమ్మ 294 డివిజన్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో తాగునీటి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి ని కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా తాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆయన తన బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా బోర్ వేయించి ప్రజలకు అందుబాటులో తీసుకొని వచ్చారు. సంతోషం వ్యక్తం చేసిన కాలనీ ప్రజలు కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి వస్తే సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని, అదేవిధంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏ ఆర్ సాదు యాదవ్, డబల్ బెడ్ రూమ్ జనరల్ సెక్రెటరీ నాగేష్, సంతోష్, పాషా, భాస్కర్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధం వలన రాబోయే రోజుల్లో యూరియా కొరత

## యుద్ధం నేపద్యంలో ఏం చేయాలో ఆలోచించలేని మోదీ ప్రభుత్వం

## మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** అమెరికా ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం వలన రాబోయే రోజుల్లో యూరియా కొరత ఏర్పడిందని యుద్ధం నేపద్యం లో మోదీ ప్రభుత్వం ఏం చేయాలో ఆలోచించలేని స్థితి లో ఉందని రాజ్య సభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుకు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధంతో భారతదేశం ఇబ్బంది పడుతుందన్నారు.ఎల్పీజీ సిలిండర్ పై కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లో 300 రూపాయలు పెంచిందనీ అబద్ధాలు చెప్పే కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నేడు జరగబోయే పార్లమెంట్ సమావేశంలో ఇదే విషయంపై మాట్లాడబోతున్నాను అని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో రైతులకు నష్టపోయే అవకాశం ఉంది అని ఈ యుద్ధం వల్ల యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉంది అని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే అన్ని నమ్మాల్సిన అవసరం లేదు.సోషల్ మీడియాలో అడ్డగోలు ప్రచారం చేస్తున్నారని ఇప్పటి వరకు జరిగిన యుద్ధంలో ఇరాన్ దే పై చేయి అని అన్నారు. యుద్ధం నేపథ్యంలో ఏం చేయాలో ఆలోచించలేని స్థితిలో ప్రధాని మోడీ ఉన్నాడు అని విమర్శించారు.ఆ భద్రాచల శ్రీరాము చంద్రుని ఆశీస్సులు దేశ ప్రజలకు ఉండాలనీ ఆకాక్షించారు.ఇంకా



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కరెంట్ లేని గూడాలు ఉన్నాయనీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటూ కు బిజెపి ఓటు వేయలేదా.తెలంగాణ రాష్ట్రం అంటే బిజెపి కి ఎందుకు అంత చిన్న చూపు అని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కష్టపడుతున్నాడనీ అన్నారు.ఆయిల్ తో పాటు ప్లాస్టిక్ రేట్లు పెరిగే అవకాశం ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి శాసన మండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ టిపిసిసి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐయన్టియుసి అద్యక్షులు షేక్ జలీల్ వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని మంజుల నరేంద్ర రంగా జనార్ధన్ ముళ్ళపాటి సీతారాములు కిలారి అనిల్ కుమార్ గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## నాగులవంచలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ యెనిశెట్టి రాజేశ్వరరావు యెనిశెట్టి కృష్ణారావు,వెచ్చ మంగయ్య ,మైలవరపు లింగయ్య,కొత్త మాసు నరేష్,పారేపల్లి అంజి, దేవిశెట్టి వినోబా,ఆత్మకూరు నాగేశ్వరావు,కూరపాటి మురళి,బాస కోటయ్య , రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని మల్లారపు సమ్మయ్యల కుమారుడు రమేష్ – లావణ్య వివాహ విందులో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, మాజీ సర్పంచ్ చల్లా రాజిరెడ్డి, వార్డు మెంబర్ ఓడేటి లక్ష్మారెడ్డి, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ చల్లా కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓడేటి రవీందర్ రెడ్డి, చీర్ల తిరుపతి, ముల్కల్ల తిరుపతి, ముల్కల్ల తిరుపతి భాస్కర్, చల్లా శ్రీనివాస్, నాగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు నూతన దంపతులకు చిరుకానుకలు అందజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షురాలు వంగ ఇందిరా రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 16 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల సర్కిల్ పరిధిలో గోదావరి హోమ్స్ గాయత్రీ నగర్,వార్డ్ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యక్షురాలు వంగ ఇందిరా రెడ్డి, ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇందిరా రెడ్డి మాట్లాడుతూ మహిళ లందరూ ఒకచోట కలసి చేసుకొనే పండగ మహిళా దినోత్సవం ఆడపడుచులను సన్మానించుకొని కేక్ కట్ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పిఓ ఇంద్రసేన, సి ఓ మహమ్మద్ ఉస్మాన్, విజయ్ కిషోర్, పాల్గొని వారికి సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఏ సమస్యలు ఉన్నా మమ్మల్ని సంప్రదించమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, మాలతి, ప్రెసిడెంట్లు శ్రీరామ వనజ,రంగమ్మ,భాగ్యలక్ష్మి, తబితా, లక్ష్మి,కుంట పద్మ, వైలెట్ జార్జ్, మాస్కురి పద్మ, కవిత, నర్మదా, ఆర్ పి లు లావణ్య, అండాలు, రేణుకా, దేవి,సంధ్య, రజిత, మహేశ్వరి, సునీత, జ్యోతి రెడ్డి, అరుణ లత, తులసి, వెంకటేశ్వరమ్మ, హెచ్ ఎల్ కాలనీ ప్రెసిడెంట్ కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్, సమ్మయ్య, నరేందర్ రెడ్డి, రామిరెడ్డి, లక్ష్మయ్య, పలు కాలనీ మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు ముఖ్యం

### కొలనుపాక గ్రామపంచాయతీ కార్యాలయం ఆకస్మిక తనిఖీ....

### గ్రామాల్లో మొక్కల పెంపకం,సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి...

### ఇంటి పన్నును మార్చి 31 లోపు వంద శాతం పూర్తి చేయాలి....

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



చౌటుప్పల్, మార్చి 16, క్రైమ్ మిర్రర్ : యాదాద్రి జిల్లా,ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ,రికార్డుల నిర్వహణ విధానాన్ని ఆయన పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలను చూసి, గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందించే విధంగా పనిచేయాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు చాలా ముఖ్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పన్ను వసూలును మార్చి 31వ తేదీ లోపు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు పన్ను వసూలు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే ఆదాయ వనరులు పెరగడం అవసరమని పేర్కొన్నారు.అనంతరం ఆయన నర్సరీలను కూడా సందర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు . పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచి గ్రామాల్లో నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. భోజనం రుచికరంగా, పరిశుభ్రంగా ఉందా లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించాలని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చూడటం చాలా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం,చదువు అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో యం పి. ఓ కిషన్, గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో భక్తులకు అన్న సంతర్పణ

### శ్రీ వెంకటేశ్వర స్వామికి చక్ర తీర్థ స్నానం....

**చౌటుప్పల్,మార్చి 16, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామికి చక్రస్థానం అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు అన్నసంతార్పణ చేశారు.అదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్,కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ్ గౌడ్,ఊదరి యాదయ్య,కోయ్యడ శేఖర్,బత్తుల జయమ్మ దాసు,గడ్డం ఇందిర రాజారత్నం,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,చింతల ఉమామహేశ్వరి సాయిలు,పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య,ఉడుగు జ్యోతి రమేష్,పిల్లలమర్రి మధుసూదన్,దేవాలయ కమిటీ అద్యక్షుడు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్,కోశాధికారి ఎలకరాజు నాగరాజు (మల్లేష్),ఉష్కాగుల శ్రీనివాస్,తోర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్,నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య,చెవగొని మహేష్, జక్కర్తి శేఖర్,నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి,గంగిరెడ్డి నాగలక్ష్మి,బత్తుల శ్రీశైలం గౌడ్,మంచికంటి భాస్కర్,గుజ్జల సురేందర్ రెడ్డి,అన్నెమోని గోవిందరాజు,ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్,కాసుల వెంకటేష్,బాల్యం వెంకటాచలపతి,నల్ల గణేష్,ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి,భక్తులు పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని దీన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంజాన్ కిట్లను ఆయన ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి రమేష్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుడు ఖలీల్ ఏర్పాటుచేసిన బియ్యం, పప్పుల వంటి ఆహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, మహమ్మద్ షరీఫ్, బాకీ బాయ్, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం

## కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయం ముందు ధర్నా..అనంతరం వినతి పత్రం అందజేత

### యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్



**కూకట్ పల్లి, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** న్యూ ఎరా హైస్కూల్ విద్యార్థులకు సెల్ఫ్ సెంటర్ కాకుండా వేరే సెంటర్ లోపదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విదంగా చర్యలు తీసుకోవాలి. కూకట్ పల్లి మండలంలోని న్యూ ఎరా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసేలా పరీక్ష కేంద్రం నిర్వహించడాన్ని యుఎస్ఎఫ్ఐ, టిపివైఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కమిటీలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. న్యూ ఎరా పాఠశాల యజమాన్యం కూకట్ పల్లి విద్య శాఖ అధికారులు ఇద్దరు కలిసే ఇలా సెల్ఫ్ సెంటరు విద్యార్థులకు వచ్చేలా చేశారని టిపివైఎఫ్ ఆరోపిస్తుంది. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల దగ్గర లంచాలు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మాకు అనుమానం ఉంది. ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల శాతం పెంచుకోవడానికి వారి స్వార్థం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని తెలియజేస్తున్నాం. ఈ న్యూ ఎరా పాఠశాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాము. జిల్లాలో ఎక్కడెక్కడ ఇలా సెల్ఫ్ సెంటర్లలో విద్యార్థులకు పరీక్ష కేంద్రం నిర్వహిస్తున్నారో పూర్తి విచారణ జరపాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ని కోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపివైఎఫ్ నాయకులు సతీష్ విసికె పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్ నాయకులు చిట్టి, ధర్మా బాయ్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

**డిమాండ్స్:** 1.వెంటనే న్యూ ఎరా పాఠశాల విద్యార్థులకు వేరే పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించాలి.
2. ప్రైవేట్ విద్యాసంస్థకు సెల్ఫ్ సెంటర్ వచ్చేలా సహకరించిన కూకట్ పల్లి విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి.
3. సెల్ఫ్ సెంటరు పరీక్ష కేంద్రం నిర్వహించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.
4. వచ్చే సంవత్సరం న్యూ ఎరా (ఎస్ఎస్సి) పరీక్షా కేంద్రం రద్దు చేయాలి.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

# ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఇంటి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్



**కూకట్ పల్లి, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఇంటిపైన బిజెపి గుండాలు కోడిగుడ్లు టమాటా తో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బాలానగర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ అన్నారు. ఈ సందర్భంగా మట్టే ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం, బిజెపి నాయకులు హిందువుల రక్షణ ముసుగులో సాటి హిందువులనే లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని అన్నారు. దాడి చేసిన బిజెపి గుండాలపై వెంటనే ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం




**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని టి.సింగారం (కొత్తగూడెం) అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు ఆశీర్వాదాలు అందిస్తూ పండ్లు, తీపి పదార్థాలు మరియు పోషకాహారాన్ని అందజేశారు. అంగన్వాడీ టీచర్ ఇందిరా గర్భిణీ స్త్రీలకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్య పరీక్షల అవసరం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు పాల్గొని గర్భిణీ స్త్రీలకు ఆశీర్వాదాలు అందించారు. తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణ, సునీత, యాదమ్మ,నవనీత, లలిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగను వెంటాడిన కర్మ.

## చోరీ చేసిన కాసేపటికే మృత్యువుతో పోరాటం!

### మర్రిగూడలో రెచ్చిపోయిన కేటుగాళ్లు -- ఒకే రాత్రి రెండు బైక్‌ల చోరీ




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలంలో దొంగలు బరితెగించారు. మర్రిగూడ మండలంలో వరుస చోరీలతో కలకలం రేపారు. అయితే ఒక బైక్ దొంగను మాత్రం, అతను చేసిన పాపం వెనువెంటనే వెంటాడింది. బైక్‌ను దొంగిలించి పారిపోతుండగా జరిగిన రోడ్డు ప్రమాదం, సదరు నిందితుడిని మృత్యువు వాకిట నిలబెట్టింది. ?ఆదివారం అర్ధరాత్రి మండలంలోని రాజపేటతండా, తమ్మడపల్లి గ్రామాల్లో దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. నిద్రిస్తున్న జనాన్ని ఆసరాగా చేసుకుని, రెండు మోటార్ సైకిళ్లను అపహరించారు. తమ్మడపల్లిలో ఒక ఖరీదైన పల్సర్ బైక్‌ను ఎత్తుకెళ్లిన దొంగ, పోలీసులకు దొరక్కుండా ఉండాలనే ఆత్రుతతో, చౌటుప్పల్ వైపు అతివేగంగా దూసుకెళ్లాడు.

**క్లైమాక్స్ అదిరింది!**

వేగం మృత్యుపాశమై సదరు దొంగను కాటేసింది. చౌటుప్పల్ సమీపంలో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురికావడంతో, నిందితుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో ఐసీయూ బెడ్‌పై కొట్టుమిట్టాడుతున్నాడు. చేసిన తప్పుకు శిక్ష వెంటనే అనుభవించడం అంటే ఇదేనేమో అని స్థానికులు చర్చించుకుంటున్నారు.?వరుసగా జరుగుతున్న ఈ దొంగతనాలతో, మండల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇళ్ల ముందు పార్క్ చేసిన వాహనాలు కూడా, మాయమవుతుండటంతో ప్రజలు భయందోలన చెందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రమాదానికి గురైన వ్యక్తి వివరాలు సేకరిస్తున్నామని, ఇతను అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడా! లేక స్థానికుడా అనే కోణంలో విచారణ సాగుతోందన్నారు. గ్రామాల్లో రాత్రి గస్తీని పెంచుతామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు..



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం రామ్ నగర్ కాలనీకి చెందిన చర్చి పాస్టర్ కొండపల్లి దావీదు భార్య దీవెనమ్మ గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండపల్లి అబ్బ సాయిలు,జాలయ్య, బంగారి,సాంబ,యాదగిరి, లక్ష్మణ్,నరసింహ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుదుటపడుతున్న తమ్మినేని ఆరోగ్యం

### ఆందోళన వద్దు... పార్టీ శ్రేణులకు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా సూచన




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సీపీఐ (ఎం) కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోగ్య స్థితిగతులు మెరుగుపడుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆయన ఆరోగ్య పరిస్థితులు క్షీణించడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఐసీయూ లో ఉంచి చికిత్స అందిస్తున్న వైద్యులు సోమవారం ఆయన్ను కాజువాలిటిలోకి మార్చారు. ఊపిరితిత్తుల సమస్య , మూత్రపిండాల్లో క్రియాటిన్ లెవెల్స్ పెరగడం, రెండుసార్లు గుండెపోటుకు గురికావడం తదితర అనారోగ్య కారణాలతో ఆయన్ను కుటుంబసభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య చికిత్సల అనంతరం ఆయన కోలుకుంటున్నారు. కావున పార్టీ శ్రేణులు ఆందోళన చెందవద్దని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ఆక్సిజన్ తీసుకోవడం మెరుగయ్యాక మరో రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలిపారు. తమ్మినేని వీరభద్రాన్ని ...నున్నా నాగేశ్వరరావు తో పాటు సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు వీరబాబు తదితరులు పరామర్శించారు.

# బ్లడ్ డొనేషన్ క్యాంపులో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ హనుమంతుతో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,సిబ్బంది యాకుబ్,మల్లేశం, సైదా,కృష్ణ,విజేయ్,శ్రీను, ప్రియాంక,యాస గోవర్ధన్ రెడ్డి, తొండల అనిల్,దిగోజు, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# అధికారంలోకి రావడానికి 6గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విస్మరించిన కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం

## తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైంది.రైతులకు రైతు భరోసా,నిరుద్యోగ నిరుద్యోగ భృతి,వృద్ధాప్యం వితంతు దివ్యాంగులైన అర్హులకు పింఛన్లు అందజేయాలి.జీవో 22 ఏ వల్ల నష్టపోతున్న బాధితులకు వెంటనే న్యాయం చేయాలి.టీజీఆర్బీ బ్యాంక్ టెక్నికల్ ప్రాబ్లం వల్ల రుణమాఫీ జరగని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి.రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తుని అందించాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,జిల్లా కార్యదర్శి తడిసిన



మల్లారెడ్డి, కిసాన్ మోర్చాల జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,పుల్లాయిగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్, ఆత్మకూరు(ఎం)ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబుజా అంజయ్య,ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్,బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,యాస



వెంకట్ రెడ్డి, వినోద్,సంఘపాక రాజమల్లు, బిజెపి నాయకులు పరకాల రాంబాబు,యాస శ్రీనివాస్ రెడ్డి, బండి ఉప్పలయ్య,బాబ్బూరి శివలింగం,కందుల సంతోష్, గజ్జెల్లి మధు,భాష బోయిన లింగయ్య, చంద్రమౌళి,బండ నాగరాజు,కప్పల బాలరాజు, బీజేయం నాయకులు బండారు సాయి లోడి మహేష్,సూర్య , తాళ్లపెల్లి సాయికుమార్,ఎన్ శివ,కే నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఆత్మకూరు(ఎం) మండల స్థాయి పోటీలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం మండల స్థాయి క్రీడా పోటీలు నేడు మంగళవారం రోజున ఉదయం 8-00 గంటలకు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలకు తేదీ: 01-09-2017 నుండి తేదీ:31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో బాలికలకు 100 సీట్లు, బాలురకు 100 సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ఈ ఎంపికలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు పంపిస్తామని చెప్పారు.సెలెక్షన్స్ ప్రక్రియలో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, మెడి సిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, హైట్, వెయిట్ వంటి బ్యాటరీ టెస్టుల ఆధారంగా ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ఆత్మకూరు(ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి ఇందిరా ప్రియ, మొబైల్ నెంబర్ 9948414871 ను సంప్రదించగలరని తెలిపారు.

## మధ్యాహ్న భోజనమును పరిశీలించిన మండల విద్యాధికారి





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మండల కేంద్రంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి సందర్శించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనంను మరియు సోమవారం రోజు పాఠశాలలోని మెనూను పరిశీలించి విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేయడం జరిగినది.వంట వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.వంటవారి వంటలపై వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసారు.

## గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు యాదమ్మ ఆరోగ్య చికిత్స కోసం శివాజీ యూత్ అసోసియేషన్ ఆర్థికసహకారం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి సభ్యులు కదిరే నవీన్ మరియు శివల తల్లి కదిరే యాదమ్మ(గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు)గత కొన్ని నెలలుగా కాలు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని తెలిసి యువజన మండలి సభ్యులు ఈవిషయాన్ని శివాజీ యువజన మండలి వాట్సాప్ గ్రూప్‌లో తెలియజేయగా స్పందించిన యువజన మండలి సభ్యులు తలో చేయి వేసి మొత్తం ?27,700 రూపాయలను సేకరించి సోమవారం రోజు వారి కుటుంబానికి అందజేసారు. బాధిత కుటుంబ సభ్యులు యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, రంగ శ్రీను,యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, రాగటి సత్యనారాయణ,యాస గోవర్ధన్ రెడ్డి,లోడి రవి, మురారిశెట్టి సందీప్,మొగిలిపాక శ్యామ్,మల్ల క్రాంతి,లోడి నిఖిల్, పంజాల వివేకానంద,పంజాల రాజు,లోడి మహేష్,కోరే గణేష్, కోరే హరీష్,లోడి మణికంఠ, చేపూరి సోమేశ్వర్ సాయి, మరాఠీ దుర్గరాజు,లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా తోఫా పంపిని

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో రంజాన్ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చెర్మన్ బీర్ల అనితసహకంతో రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు(తోఫా)నిత్యావసర సరుకులను సోమవారం రోజున పంపిని చేయడం జరింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు(ఎం)మండల నాయకులు మరియు గ్రామ శాఖ నాయకులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ప్రాధమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేలా..!






**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా,ఉపాధ్యాయులుగా,వివిధ రకాల హోదాలలో తమదైన శైలిలో అద్భుతమైన ప్రతిభను చూపించారు.జిల్లా కలెక్టర్గా సంఘ పాక పవిత్ర, ఎంఈఓగా వస్తువుల సమీర్, డిఇఓగా ఎడ్ల సందీప్,తెలుగు టీచర్ పిఈటిగా మేడి యశ్వంత్ తేజ,హెడ్మాస్టర్ క్రితిక్ తేజ, మ్యాస్ టీచర్ సంఘపాక రాహుల్,ఇంగ్లీష్ టీచర్ మేడి మాధవి,డ్యాన్స్ టీచర్ కొమ్ము కృతిక,ఇంగ్లీష్ టీచర్ మేడి మల్లికార్జున్.ఈ ఒక్కరోజు తమ పాఠశాలకు వారే ఉపాధ్యాయులుగా సమర్థ వర్ధంగా వారి వారి ఓదాలలో వీధులు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు.విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత,జన్నపాల మానస,స్కూల్ అటెండర్ వస్తువుల శివమ్మ, తల్లిదండ్రులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో దారుణం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భార్యను కత్తితో నరికిన భర్త.భార్యపై అనుమానంతో దాడికి పాల్పడిన భర్త.భార్య పరిస్థితి విషమం.ఆస్పత్రికి తరలింపు.ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి,అమరజీవియైన మహాపురుషుడు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు.మహాత్మాగాంధీ బోధించిన సత్యము,అహింస,అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు పోలిశెట్టి నర్సయ్య ,మురారిశెట్టి మల్లేశం,శ్రీశైలం, శంకర్,హరినాథం,రమేష్,సత్యనారాయణ,వెంకటేశ్వర్లు, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ కట్ట ఉమాదేవి




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 16:** ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ని తన ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన బొమ్మలరామారం సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్,వార్డ్ మెంబర్లు మరియు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ,మాజీ పిఏసీసీ చైర్మన్ బాల్ నర్సయ్య, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చ్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు.



# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి



**మందమర్రి టౌన్ మార్చ్ 15 క్రైమ్ మిర్రర్:** మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని పురుషులతో సమానంగా రాణించాలని మంచిర్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గ ప్రసాద్ అన్నారు. మందమర్రి మండలంలోని గద్దెరాగడి లో గల శాంకరీ గార్డెన్స్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు బండ శాంకరి అధ్యక్షతన నిర్వహించిన రమాబాయి అంబేద్కర్ - 2026 పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని వారు ఉన్నతంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజ బాగుపడుతుందని ఆయన అన్నారు. వయోజన విద్యాశాఖ డిడి అజ్మీర పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మహిళలు చదువుకున్నప్పుడే సామాజిక బాధ్యత పెరుగుతుందని నిరక్షరాస్యులుగా మహిళలు ఉండకూడదని చదువుకోవడం వల్లే అభివృద్ధిలోకి వస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా మహిళలకు ఆటల పోటీలు, పాటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. అనంతరం సభా కార్యక్రమాలు ప్రారంభించి ముందుగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు విశిష్ట మహిళ రమాబాయి అంబేద్కర్ పురస్కారం - 2026 పురస్కారాలను అతిథులు చేత అందజేశారు. అవార్డుని అందుకున్న వారిలో మంచిర్యాల కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య ప్రజా ప్రతినిధి, నీరటి రాజేశ్వరి జిల్లా ఉన్నతాధికారి, డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డాక్టర్ మాడ శ్రీదివ్య మెడికల్ ఆఫీసర్, గడ్డి శారద ఉపాధ్యాయురాలు, భాష శిరీష క్రైమ్ బ్రాంచ్ ఎస్సై, చంద్రపాటి శిల్ప శర్మ లాయర్, శేర్ల స్వర్ణలత ఇంజనీర్, తిరునగరి సాహితి బిజినెస్ ఉమెన్, కోట్నాక మమత స్పోర్ట్స్ ఉమెన్, గాజుల నర్మదా గౌడ్ ప్రముఖ నృత్య కళాకారిణి, ఎస్. నీలాదేవి ప్రముఖ రచయిత్రి, పోతుగంటి సౌజన్య పోలీస్ కానిస్టేబుల్, బంగారు వనిత అంగన్వాడీ టీచర్, బొడ్డు సరోజన అంగన్వాడి ఆయా, పూసాల సత్యవతి ఆర్పి మెప్మా, బెల్లాల భారతి ఏ.ఎన్.ఎం, ఈరబోయిన స్వరూప ఆశా కార్యకర్త, తొగరి అరుణ వంట కార్మికురాలు, మల్యాల రజిత పారిశుద్ధ కార్మికురాలు, ఎంబడి పద్మ వ్యవసాయ ఆదర్శ రైతు, కున్సోత్ వి జానకి ప్రసన్న బ్యాంకింగ్ రంగం, జాడ శ్రీలత సింగరేణి మహిళా కార్మికురాలు ఉన్నారు. ఈకార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా అతిథులుగా నస్పూర్ మండల విద్యాధికారి ఇడుగురాల పద్మజ, లయన్స్ క్లబ్ సఖి మంచిర్యాల అధ్యక్షురాలు ఎన్. రూప సఖి ప్రెసిడెంట్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కవిత అజయ్, కవిత వనిత వాక్కు కో ఫౌండర్, శాంకరి గార్డెన్స్ అధినేత పత్తి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, ప్రముఖ గాయకులు భూపతి నారాయణరావు, గౌరవ అధ్యక్షురాలు సుంకరి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి గోపిక, జిల్లా కార్యదర్శి సమీండ్ల లక్ష్మీ, కరాటే మాస్టర్ రమేష్ రాజా, సమీక్ష అకాడమీ కొరియోగ్రాఫర్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

**సామాజిక భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అవగాహన సదస్సు**

**విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండాలి**

**హుజూర్నగర్ సిఐ చరమందరాజు**




**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని మంచి ఫలితాలు సాధించాలని హుజూర్నగర్ సిఐ చరమందరాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రక్షణ పరమైన అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగానే సోమవారం హుజూర్నగర్ కేంద్రంలో గల తెలంగాణ రెసిడెన్షియల్ మైనారిటీ మహిళ పాఠశాల నందు హుజూర్నగర్ ఎస్సై మోహన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం నందు విద్యార్థులకు చట్టాల గురించి సత్ప్రవర్తన గురించి లక్ష్యాల గురించి వివరించామన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదవాలని పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా, రోడ్డు ప్రమాదాలకు గురవకుండా విద్యార్థులు తల్లిదండ్రులను, సమాజంలో ఉన్న వ్యక్తులను చైతన్య పరచాలని కోరారు. ప్రతి ఒక్కరికి సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు తెలపడం వల్లనే సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# స్వచ్ఛ ఆటోల దోపిడీ..
# రోడ్లపైనే చెత్త...నెలకు రూ.150 డిమాండ్

**నిరసనగా ప్రధాన కూడళ్లలో చెత్తవేత**

**కూకట్ పల్లి, మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** పారిశుధ్యం పేరుతో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు అందినకాడికి దండుకుంటున్నారు. నిర్ణీత రుసుము రూ.100 కు బదులుగా ఏకంగా రూ.150 ఇవ్వాలని హుకుం జారీ చేస్తుండటంతో ఎల్లమ్మబండ ప్రాంత వాసులు భగ్గుమంటున్నారు. "గతంలో చెల్లించిన వంద రూపాయల కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా ఇచ్చే ప్రసక్తే లేదు" అని తేల్చి చెబుతున్నారు. ఆటో నిర్వాహకుల తీరును తీవ్రంగా పరిగణించిన స్థానికులు, ఏకంగా రోడ్లపైకి వచ్చి ప్రధాన కూడళ్లలో చెత్తను పారబోస్తూ తమ నిరసనను గట్టిగా తెలియజేస్తున్నారు. కూకట్‌పల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ జీహెచ్ఎంసీ సర్కిల్ కింద ఉన్న ఎల్లమ్మబండ, పరిసర కాలనీల్లో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించేందుకు డ్రైవర్లు ఏకపక్షంగా రేట్లు పెంచేశారు. యాభై రూపాయలు అదనంగా డిమాండ్ చేస్తూ జనం జేబులకు చిల్లులు పెడుతున్నారు. అడిగినంత ఇచ్చుకోలేని ప్రజలు చెత్తను ఎక్కడ వేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఈ దోపిడీతో విసిగిపోయిన ప్రజలు ఇళ్లలోని చెత్తను వీధుల్లోనే వేస్తుండటంతో స్థానికంగా దుర్గంధం వెదజల్లుతోంది. నెలనెలా వంద రూపాయలు ఇచ్చేందుకు ప్రజలు అంగీకారంతో ఉన్నా, ఆటో డ్రైవర్లు మాత్రం తమ పంతం నెగ్గించుకునేందుకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డ్రైవర్ల ఆగడాలపై జీహెచ్ఎంసీ ఉప సంయుక్త కార్యదర్శికి, ఆల్విన్ కాలనీ సర్కిల్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారుల్లో చలనం లేదు. వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ వసూళ్లకు కళ్లెం వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఉన్న విధంగానే వంద రూపాయలకే పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని పట్టుబడుతున్నారు. అధికారులు మొద్దునిద్ర వీడకపోతే ఆందోళన మరింత ఉధృతం చేసేందుకు కాలనీవాసులు సిద్ధమవుతున్నారు.

# గ్యాస్ కొరతను నివారించాలి

**పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలి**




**తుర్కయంజాల్, మార్చి 16:** గ్యాస్, పెట్రోల్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆదిభట్ల సర్కిల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. సీపీఐ ఆదిభట్ల సర్కిల్ కౌన్సిల్ కార్యదర్శి అనంతుల కాటంరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వల్ల దేశంలో పెట్రో గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే యుద్ధాన్ని ఆపాలని, దీనికి భారత ప్రభుత్వం చొరవ చూపాలని యాదయ్య సూచించారు. గల్ఫ్ దేశాలలో ఆయిల్ నిక్షేపాలపై కన్ను వేసిన అమెరికా ఎలాగైనా అక్కడి ప్రభుత్వాలను కూల్చి తమ ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తోందని, మాట వినని ఇరాక్ పైన దాడి చేసి, ఆ దేశ సుప్రీమ్ లీడర్ ని హతమార్చడం దుర్మార్గమని యాదయ్య విమర్శించారు. ఇరాన్ పై యుద్ధం వల్ల భారతదేశంలో తీవ్రమైన గ్యాస్ కొరత పెట్రో ఇంధనం కొరత ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇది ప్రధానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. యుద్ధం ఇదే విధంగా కొనసాగితే రాబోయే కాలంలో గ్యాస్ ఇంధనం కొరతతో పాటు ఆహార ధాన్యాల కొరత కూడా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. అమెరికా ఆధిపత్యం కోసం జరిగే యుద్ధాలు ప్రపంచ ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయని, అమెరికా ధన దాహానికి పేద దేశాలు నలిగిపోతున్నాయని ఆయన ఆవేదన చెందారు. అమెరికా యుధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వం తటస్థ వైఖరి విడనాడి తన స్నేహితుడైన ట్రంప్ ను ప్రశ్నించాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి శివకుమార్, సీపీఐ నాయకులు శివప్రసాద్, నాగేశ్వర్, కుంచపు శివ, బోడి, శ్రీకాంత్ , లక్ష్మి, ఆటో యూనియన్ నాయకులు మరియు ఆనంద్, ఇతర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# కాస్మోటాలజీ కోర్సును ప్రారంభించిన జిఎం రాధాకృష్ణ



**మందమర్రి టౌన్ మార్చ్ 15 క్రైమ్ మిర్రర్:** స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ మందమర్రి ఏరియా రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెనర్షిప్ ఆర్ డి ఎస్ డి ఈ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ సోమవారం 31 మంది అభ్యర్థులతో కాస్మోటాలజీ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ. కాస్మోటాలజి కోర్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు, గౌరవ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సూచనలమేరకు స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఒక సామాజిక బాధ్యతగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉందని తెలిపారు. కావున స్థానికంగా ఉండేటువంటి నిరుద్యోగ యువత ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, జిఎం వి టి సి అడిషనల్ మేనేజర్ టి.శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అశోక్ కుమార్ జిఎం వి టి సి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి పాల్గొన్నారు.

# జిఎం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**మందమర్రి టౌన్ మార్చ్ 15 క్రైమ్ మిర్రర్:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లందు క్లబ్ మందమర్రి వద్ద ముస్లిం సోదరులకు సోమవారం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి సోదరభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం మత సామరస్యానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, లోక కల్యాణం కోసం దువా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, డీ.జీ.ఎం ఐ.ఈ.డి కిరణ్, డి.వై పి.ఎం ఎం.డి ఆసిఫ్, ఐ.టీ డీ.వై మేనేజర్ రవి, ఉన్నతాధికారులుశ్రీ ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నుంచి నిరుద్యోగ యువతియువకులకు ఉపాధి కోసం ధరఖాస్తుల ఆహ్వానం

గండిపేట(క్రైం మిర్రర్): ఎస్సీ నిరుద్యోగుల కోసం ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఎస్సీ కార్యచరణ ప్రణాళిక 2025--26లో రవాణా రంగం క్రింద ఈవీ రవాణా వాహనాలు(టూ విల్లర్స్, త్రీ విల్లర్స్) నిరుద్యోగ యువతి, యువకులకు, వ్యవసాయ పథకం క్రింద సోలార్ పంపు సెట్స్ రైతుల కోసం ఎస్సీ కార్పొరేషన్ నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డి తెలిపారు. ధరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, ఆహార భద్రతా కార్డు కలిగి ఉండాలన్నారు. మీ సేవ నుంచి పొందిన కుల ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం, లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కోసం ఎస్సీ వ్యవస్థాపకులు గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అంటే ప్లాట్‌ఫామ్ ఆధారిత కార్మికులు(ప్రధాన ప్లాట్‌ఫామ్‌లలో జోమాటో, స్విగ్గీ, రాపిడో, ఉబర్ ఉన్నాయి) ప్రధాన్యత క్లెయిమ్ చేయడానికి సంబంధిత సర్టిఫికెట్ మర్పించాలన్నారు. పట్టాదార్ పాస్‌బుక్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి అవసరసోలార్ పంప్ బోర్‌వెల్ ఉనికిని, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుంచి ధృవీకరణ పత్రం సమర్పించాలన్నా. వికలాంగులు సదరమ్ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. పాస్‌పోర్టు సైజు పోటోలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్

## ఘనంగా రమాబాయి అంబేద్కర్-2026 పురస్కారాల ప్రదానోత్సవం

## వివిధ రంగాల్లో రాణించిన 23 మంది మహిళలకు అవార్డుల అందజేత





**రామకృష్ణాపూర్ మార్చి 16 (క్రైమ్ మిర్రర్) :** మహిళలు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని మంచిర్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గప్రసాద్ అన్నారు. సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడిలో ఉన్న శాంకరీ గార్డెన్స్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'విశిష్ట మహిళ రమాబాయి అంబేద్కర్--2026' పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, ఒక మహిళ ఉన్నతంగా ఉంటే ఆ కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయోజన విద్యాశాఖ డీడీ అజ్మీర పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మహిళలు నిరక్షరాస్యులుగా ఉండకూడదని, చదువుకున్నప్పుడే సామాజిక బాధ్యత పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మహిళలకు ఆటలు, పాటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 23 మంది మహిళలను గుర్తించి అతిథులు పురస్కారాలతో సత్కరించారు. పురస్కారం అందుకున్న వారిలో మంచిర్యాల డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నీరటి రాజేశ్వరి, డాక్టర్ మాడ శ్రీదివ్య, క్రైమ్ బ్రాంచ్ ఎస్సై భాష శిరీష, ఇంజనీర్ శేర్ల స్వర్ణలత, లాయర్ చంద్రపాటి శిల్ప శర్మ, రచయిత్రి ఎస్. నీలాదేవి, నృత్య కళాకారిణి గాజుల నర్మద, క్రీడాకారిణి కోట్నాక మమత, వ్యాపారవేత్త తిరునగరి సాహితి, సింగరేణి కార్మికురాలు జాడ శ్రీలత, ఆదర్శ రైతు ఎంబడి పద్మతో పాటు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య మరియు వంట కార్మికులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు బండ శాంకరి అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఇదుగురాల పద్మజ, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్.రూప, సైకాలజిస్ట్ డాక్టర్ కవిత అజయ్, సంఘం జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, శాంకరీ గార్డెన్స్ అధినేత పత్తి శ్రీనివాస్, ప్రముఖ గాయకులు భూపతి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, సుందరీకరణ కంటే ముందుగా మౌలిక సదుపాయాలు అవసరం

### మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



గండిపేట(క్రైం మిర్రర్): మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, సుందరీకరణ కంటే ముందుగా మౌలిక సదుపాయాలు అవసరం అని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ఇటీవల అధికారులు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మూసీ నది పునరుద్దరణ పేరుతో రివర్ ఫ్రంట్ బ్యూటిఫికేషన్, ల్యాండ్ స్కేపింగ్, పార్కులు, వినోద స్థలాలు వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారన్నారు. అయితే నగరంలో వరదలు, కాలుష్యాన్ని నివారించడానికి అవసరమైన కీలక పట్టణ మౌలిక సదుపాయాలు అంశాలు ఆ ప్రజెంటేషన్‌లో పెద్దగా ప్రస్తావించబడకపోవడం ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. హైదరాబాద్ నగరం గతంలో ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల చాలా పెద్ద మూల్యం చెల్లించిందన్నారు. ఈ రోజుకీ కోర్ అర్బన్ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడితే రోడ్లపై డ్రైనేజీ నీరు పొంగిపోర్లుతున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. 1970 గౌలిగూడా వరదల ప్రత్యేక్ష సాక్షిగా, నగర చరిత్రలో జరిగిన అతిపెద్ద విషాద ఘటనలలో ఒకటని అన్నారు. 1970 సెప్టెంబర్ 21--22 రాత్రి, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలడం వల్ల 57 మంది ప్రాణాలు కోల్పోయారు, 20 వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. అలాగే 2020 హైదరాబాద్ వరదలు సమయంలో కూడా నగరం తీవ్రమైన ముంపును ఎదుర్కొందన్నారు. ఇది మళ్లీ మన స్టార్ట్ వాటర్, సీవరేజ్ మౌలిక సదుపాయాల లోపాలను బహిర్గతం చేస్తుందన్నారు. ఇప్పుడు వాతావరణ మార్పుల ప్రభావంతో భారీ వర్షాలు మరింత పెరుగుతున్నయన్నారు. నిపుణుల ప్రకారం హైదరాబాద్‌లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ చాలా చోట్ల సుమారు 20 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందన్నారు. భారీ వర్షాల సమయంలో ఇది పూర్తిగా సరిపోదు అన్నారు. ఈ నేపథ్యంలో ఎంఆర్‌డిసిఎల్ ప్రజెటేషన్‌లో మౌలిక సదుపాయాల అంశాలపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరంగా ఉందన్నారు. అందువల్ల ఆకర్షణీయమైన గ్రాఫిక్స్‌కి లోనుకాకుండా, ప్రతిపాదిత ప్రణాళికను మళ్లీ సమీక్షించడం అత్యవసరం అన్నారు.

## బీజేపీలో కష్టపడి పని చేసే వారికి పదవులు

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్



గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీలో పని చేసే వారికి గుర్తింపు లభిస్తు పదవులు దక్కుతాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్ అన్నారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌లలోని బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన ఉపాధ్యక్షులు కె.నరేందర్‌రెడ్డి, సి.హెచ్.ఇంద్రలను మణికొండ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### పస్తకాల నర్సింగ్‌రావు

గండిపేట(క్రైం మిర్రర్): పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి, రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావు డిమాండ్‌చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాజేంద్రనగర్ మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో బుద్వేల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుస్తకాల నర్సింగ్‌రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.ఆనంద్‌గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె.విజయ్‌ఆనంద్‌గౌడ్, మండల ఏఐటీయూసీ కార్యదర్శి సయ్యద్ ఖాజా, అధ్యక్షులు ఎండి సలీం, మండల కార్యాలయం కార్యదర్శి జి.సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు పాండు, సదానంద్‌గౌడ్, మౌనిక, కె.వాణి, పుష్ప, శాలిని, శాంతమ్మ, ఎండి సాబీర్, ఇంద్ర, మణెమ్మ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు గని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జంతర్ మంతర్ ధర్నా

### విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి




**మంచిర్యాల, మార్చి 16: (క్రైమ్ మిర్రర్) :** గత 28 ఏళ్లుగా పెన్షన్ పెంపుదలకు నోచుకోక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బొగ్గు గని విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రకటించింది. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేసి, విశ్రాంత ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ పెంచాల్సి ఉన్నప్పటికీ గత 28 సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. సింగరేణి పరిధిలో వందలాది మంది విశ్రాంత కార్మికులు నెలకు రూ.350 నుంచి రూ.1000లోపే పెన్షన్ పొందుతున్నారని, ఇది ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ కంటే కూడా తక్కువగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. అరకొర పెన్షన్‌తో సరైన వైద్యం పొందలేక అనేక మంది విశ్రాంత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాలు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. గోల్డెన్ షేక్ హ్యాండ్ (వీఆర్ఎస్) తీసుకున్న వేలాది మంది విశ్రాంత ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా కరువు భత్యంతో కూడిన 50 శాతం పెన్షన్‌ను తక్షణమే పెంచాలని, సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు ద్వారా రూ.25 లక్షల వరకు వైద్య సౌకర్యం కల్పించాలని, 2016 నుంచి పెరిగిన గ్రాడ్యుటీ సీలింగ్‌ను రూ.20 లక్షలుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత బొగ్గు పెన్షనర్ల సంఘం పిలుపు మేరకు న్యూఢిల్లీలో జరిగే ధర్నాలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, కార్యదర్శి ఎన్. అంజయ్య, నాయకులు ఆర్. రమేష్ లాల్, మురహరి, రమేష్, సూర్యం, కె. శంకర్, ఎం. రాజమల్లు, పులి కృష్ణ, ఏ. ప్రభాకర్, ముత్తె భానయ్య, దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడలోని బీజేపీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కమిటీ సభ్యులకు సన్మానం




**గండిపేట(క్రైం మిర్రర్):** బీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారిని సోమవారం హైదర్‌గూడలోని బీజేపీ కార్యాలయం ఘనంగా సత్కరించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన వైస్ ప్రెసిడెంగ్‌గాకొమురయ్య , కార్యదర్శిగా మల్లేష్‌యాదవ్, సెక్రటరీగా విజయ్‌కుమార్, ఐటీ సెల్ కన్వీనర్‌గా వెంకటరమణ గుప్తలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే తమ కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, సుధాకర్, రాజశేఖర్, రమేష్, జయానంద్‌రెడ్డి, నర్సింహ్మా, కిట్టు, రాజు పైల్వాన్, వెంకటరెడ్డి, ఉమ, జి.శశికాంత్‌శర్మ, రాము, అమర్‌నాథ్‌రెడ్డి, అమృత, విజయ్, స్వామి, లింగం, బాలకృష్ణ తదతరులు పాల్గొన్నారు.



## గండిపేట వద్ద విషాదం

### మూసీలో గల్లంతైన ముగ్గురు యువకులు మృతి

**గండిపేట(క్రైం మిర్రర్):** గండిపేట జలాశయం దిగువన ఉన్న మూసీ నది పరివాహక ప్రాంతంలో విషాదం చోటు చేసుకుంది. చేపల వేట కోసం వెళ్లి నిన్న సాయంత్రం గల్లంతై ముగ్గురు యువకులు మృతి చెందారు. పోలీసులు, రెస్క్యూటీమ్ చేపట్టిన గాలింపు చర్యల్లో మృతదేహాలను వెలికి తీశారు. ఇబ్రహీంబాగ్ ప్రాంతానికి చెందిన కార్తీక్(25), గోవర్ధన్(23), వెంకటేష్(25)లు ఆదివారం సాయంత్రం ఇస్తాం చెరువులో ఈత, చేపలు పట్టేందుకు వెళ్లారు. ఈత కొట్టేందుకు చెరువులోకి దిగిన ముగ్గురు యువకులు లోతైన నీటిలో మునిగిపోయారు. వారిని గమనించి స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో చెరువులో గాలింపు చేపట్టి ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాంబాగ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్







గండిపేట(క్రైం మిర్రర్): రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ సోమవారం రాంబాగ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అన్ని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులను ప్రశ్నించి వారి అభ్యాస స్థాయిలను పరిశీలించారు. పాఠశాల బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిలపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని తక్షణమే సరి చేయాలని, అలాగే విద్యార్థుల అభ్యాస స్థాయిలను 15 రోజులలోపు మెరుగుపరచాలని ఆదేశించారు. పాఠశాలలో పరిశుభ్రత సరిగా నిర్వహించకపోవడం గమనించిన డైరెక్టర్ స్కావెంజర్‌ను వెంటనే తొలగించి పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. అదనంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో ప్రతిపాదిత పాఠశాల స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.శంకర్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంపై దాడి

## రూ.1.10 లక్షల విలువ చేసే సామాగ్రీ సీజ్

## ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు






**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలలో ప్రమేయం ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సుభాన్ కాలనీ, లక్ష్మీగూడ ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా, కల్తీ, హానికరమైన పదార్థాలను ఉపయోగించి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. వెంటనే ఆ ప్రదేశాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో సుభాన్ కాలనీకి చెందిన అబ్దుల్ హక్(54) లక్కీ ఫుడ్స్ కంపెనీ పేరుతోనూ, లక్ష్మీగూడలో మహ్మద్ ఖమరుద్దీన్(70) ఎంఎస్ జీ ఫుడ్స్ పేరుతోనూ ఎటువవటి నిబంధనలను, పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో పాడైపోయిన ఆహార పదార్థాలను సేకరించి వాటిని ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. రసాయనాలను కలిపి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారని వాటిని హైదరాబాద్‌లోని స్థానిక దుకాణాలకు విక్రయిస్తున్నారన్నారు. వారి వద్ద నుంచి వెనిలా పౌడర్ ఫ్లేవర్(ఎక్స్‌పైరీ అయిన), సోడియం బెంజోయేట్ 10 కేజీలు, రాస్ప్‌బెర్రీ ఎరుపు రంగు ఒక చిన్న బాక్స్, నిమ్మ పసుపు రంగు ఒక చిన్న బాక్స్, మోతీచూర్ లడ్డూలు 98 బాక్సలు, మోతీచూర్ లడ్డూ(విడిగా ఉన్న పదార్థాం) 35 కేజీలు మొత్తం ఆస్తి విలువ రూ.1.10 లక్షలు ఉంటుందని తెలిపారు. వీటిని సీజ్ చేయడంతో పాటు ఇద్దరిని అరెస్టు చేశామన్నారు.




## మైనర్ బాలికపై లైంగిక దాడి, హత్య

**గండిపేట(క్రైం మిర్రర్):** మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితుడిని నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి లేబర్ క్యాంపులో ఓ కుటుంబం నివసిస్తుంది. వీరి నాలుగు సంవత్సరాల బాలిక కనిపించడం లేదని తండ్రి ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి చెందిన బిస్వా ఒరా(25) పుప్పాలగూడ ప్రాంతంలో లేబర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం నాలుగు సంవత్సరాల బాలికను చాక్లెట్ ఇప్పిస్తానని చెప్పి తన వెంట తీసుకువెళ్లాడు. అనంతరం బాలికపై లైంగిక దాడి చే సి ఆమె మెడను గొంతు కోసి చంపివేశాడన్నారు. అనంతరం మృతదేహాన్ని సమీపంలోని పొదల వద్ద పడేసి వెళ్లిపోయాడన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకోని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పూర్తి ఆదారాలు సేకరించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## నూతన సి ఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ కుమార్

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్పల్లి మున్సిపల్ పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సీఐ మీర్ ముదస్సర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలసిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ కుమార్ నరేష్ కుమార్ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జయరాం రెడ్డి, జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి, జెంట్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, సభ్యులు చరణ్ పాల్గొన్నారు.




# శివరాంపల్లిలో అధ్వాన్నంగా రోడ్లు.. పట్టించుకోని అధికారులు

## మురుగునీరు, చెత్తాచెదారంతో విద్యార్థుల అవస్థలు – తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

## బీజేపీ నాయకుడు సామా రాహుల్ రెడ్డి డిమాండ్

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** శివరాంపల్లి గ్రామంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ) కార్యాలయం నుండి శిశు మందిర్ పాఠశాల వరకు ఉన్న రహదారి సమస్యలపై స్థానిక బీజేపీ నాయకుడు సామా రాహుల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కాలంగా ఈ రహదారి అత్యంత దారుణంగా దెబ్బతిని ఉన్నా, అధికారులు కనీసం పట్టించుకోకపోవడం విచారకరమని ఆయన మండిపడ్డారు. రహదారిపై పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు, మురుగునీరు వల్ల స్థానికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా శిశుమందిర్ పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు ప్రతిరోజూ ఈ బురద, దుర్వాసన భరిస్తూ వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల వారు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేపట్టాలని, లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు.



# మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలి

## సీపీఎం బృందం సందర్శన.. రోగులతో మాట్లాడి వివరాలు సేకరణ

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 16:** మిర్యాలగూడ పట్టణంలోని 200 పడకల ఏరియా ఆసుపత్రిని సోమవారం సీపీఎం బృందం సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలు, సౌకర్యాలపై ఆరా తీసింది. ఆసుపత్రిలోని పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్యసేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి రోగులకు అందుతున్న సేవలు, సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. మిర్యాలగూడ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు సేవలందించే ఈ ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు లేవని అన్నారు. సోమవారం ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆసుపత్రిని ట్రామా సెంటర్‌గా ప్రకటించడం హర్షణీయమైనప్పటికీ అది కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం కాలంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు అందకపోవడం బాధాకరమన్నారు.ఈ ఆసుపత్రికి వచ్చే ప్రజల్లో ఎక్కువ మంది పేద వర్గాలకు చెందిన వారేనని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందలేని పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం సరైన వైద్యసహాయం అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆసుపత్రిలో కొంతకాలంగా దంత వైద్యులు లేరని, మంజూరైన స్పెషలిస్ట్ డాక్టర్లను వెంటనే నియమించాలని కోరారు. స్కానింగ్, సిటీ స్కానింగ్ వంటి కీలక వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో లేవని పేర్కొన్నారు. మంజూరైన న్యూరో సర్జన్ పోస్టును భర్తీ చేయడంతో పాటు ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.





## మణికొండలోని ఆర్‌టీఏ కార్యాలయంలో సర్వర్ సమస్యతో ప్రజలకు ఇబ్బందులు

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండలోని ఆర్‌టీఏ కార్యాలయంలో సర్వర్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన వారు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం ఉదయం నుంచి ఆర్‌టీఏ కార్యాలయంలో సర్వర్ పని చేయకపోవడంతో అన్ని సేవలు నిలిచిపోయాయి. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, వాహనాల ట్రాన్స్‌ఫర్ వంటి ముఖ్యమైన పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఉదయం నుంచే కార్యాలయానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురు చూస్తూ నిరాశ వ్యక్తం చేశారు. సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ సేవలు కూడా నిలిచిపోయాయి. దీంతో పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించి సేవలను పునరుద్ధరించాలని ప్రజలు అధికారులను కోరారు.

## మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంపై దాడి

### రూ.1.10 లక్షల విలువ చేసే సామాగ్రీ సీజ్

### ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు



గండిపేట(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలలో ప్రమేయం ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సుభాన్ కాలనీ, లక్ష్మీగూడ ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా, కల్తీ, హానికరమైన పదార్థాలను ఉపయోగించి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. వెంటనే ఆ ప్రదేశాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో సుభాన్ కాలనీకి చెందిన అబ్దుల్ హక్(54) లక్కీ ఫుడ్స్ కంపెనీ పేరుతోనూ, లక్ష్మీగూడలో మహ్మద్ ఖమరుద్దీన్(70) ఎంఎస్ జీ ఫుడ్స్ పేరుతోనూ ఎటువవటి నిబంధనలను, పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో పాడైపోయిన ఆహార పదార్థాలను సేకరించి వాటిని ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. రసాయనాలను కలిపి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారని వాటిని హైదరాబాద్‌లోని స్థానిక దుకాణాలకు విక్రయిస్తున్నారన్నారు. వారి వద్ద నుంచి వెనిలా పౌడర్ ఫ్లేవర్(ఎక్స్‌పైరీ అయిన), సోడియం బెంజోయేట్ 10 కేజీలు, రాస్ప్‌బెర్రీ ఎరుపు రంగు ఒక చిన్న బాక్స్, నిమ్మ పసుపు రంగు ఒక చిన్న బాక్స్, మోతీచూర్ లడ్డూలు 98 బాక్సలు, మోతీచూర్ లడ్డూ(విడిగా ఉన్న పదార్థాం) 35 కేజీలు మొత్తం ఆస్తి విలువ రూ.1.10 లక్షలు ఉంటుందని తెలిపారు. వీటిని సీజ్ చేయడంతో పాటు ఇద్దరిని అరెస్టు చేశామన్నారు.

## మణికొండలోని ఆర్‌టీఏ కార్యాలయంలో సర్వర్ సమస్యతో ప్రజలకు ఇబ్బందులు

గండిపేట(క్రైం మిర్రర్): మణికొండలోని ఆర్‌టీఏ కార్యాలయంలో సర్వర్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన వారు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం ఉదయం నుంచి ఆర్‌టీఏ కార్యాలయంలో సర్వర్ పని చేయకపోవడంతో అన్ని సేవలు నిలిచిపోయాయి. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, వాహనాల ట్రాన్స్‌ఫర్ వంటి ముఖ్యమైన పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఉదయం నుంచే కార్యాలయానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురు చూస్తూ నిరాశ వ్యక్తం చేశారు. సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ సేవలు కూడా నిలిచిపోయాయి. దీంతో పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించి సేవలను పునరుద్ధరించాలని ప్రజలు అధికారులను కోరారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# సోదరభావానికి ప్రతీక రంజాన్

## ఆమనగల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత నర్సింహ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రం మక్త మాదారం గ్రామంలో మైనార్టీ సోదరి సోదరులకు ఆమనగల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ముఖ్యంగా మైనార్టీల విద్య, ఉపాధి మరియు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రంజాన్ పండుగ సోదరభావం, ఐక్యత మరియు పరస్పర గౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ సమాజంలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు, వార్డు సభ్యులు యాదయ్య, ప్రేమాచారి, చెనయ్య, నారాయణ,రాజేందర్, కరీం, యూసుఫ్, నసీరుద్దీన్, మహబోలి, శంశుద్దిన్, మొయిజ్, హాజిబాబ, రఫీ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## కరాటే టోర్నమెంట్ లో సత్తా చాటిన ముజాహిద్పూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాత్ పూర్ గ్రామ మోడల్ స్కూల్ విద్యార్థులు రతన్ టాటా నేషనల్ లెవెల్ కుంఫు అండ్ కరాటే ఛాంపియన్ టోర్నమెంట్ లో సత్తా చాటారు.ఈనెల 15 న రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఠాగూర్,పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్,లో ముజాహిద్ పూర్, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు, పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. అనంతరం ఈ టోర్నమెంట్ నిర్వాహకులు విద్యార్థులకు బహుమతులు, అందజేశారు.ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో సత్తా చాటిన విద్యార్థులను మాస్టర్, బంగారి నర్సింలు, పాఠశాల ప్రిన్సిపాల్, జ్యోతి హెప్సిబా, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ నర్సింలు, మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. కరాటే కుంఫు క్లాస్, తో ఆడపిల్లలు వారికి వారే రక్షణగా. నిలుస్తారన్నారు.



## పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

### గ్రామ సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** గ్రామాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కుసుమ సముద్రం గ్రామ సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ సూచించారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పుష్ప సముద్రం గ్రామంలో సోమవారం పరిశుద్ధ కార్మికులను సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవామృతం, ఇండస్టెంట్ గజ్జి భీమయ్య, పారిశుద్ధ్య కార్మికులు డ్రైవర్ మాదాస్ అంజి, వాటర్ మ్యాన్ గజ్జి బాలయ్య, పానగారి రాములమ్మ, గజ్జి శాంతమ్మ, పుర్ర మైసయ్య, వానగారి లక్ష్మయ్య, గార్లను సన్మానం చేయడం జరిగింది,

## సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వాన

### తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

హైదరాబాద్:తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాలను వడగళ్ల వాన వణికించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్లో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం కురిసింది. పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా జరాసంఘం, కోహిర్, న్యాల్కల్, రాయికోడ్ మండలాల్లో వర్షపు జల్లులు పడ్డాయి. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతుందని వివరించింది. అందువల్ల భారీ వర్షాలు కరుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నుంచి వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో సోమ, మంగళ, బుధవారాల్లో వర్షాలు విస్తారంగా కరుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలోనే సోమవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో వడగండ్ల వాన కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. మరోవైపు హైదరాబాద్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రాత్రి సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్లో రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## సబ్ కలెక్టరేట్లో ఇఫ్తార్ విందు

### ముస్లిం అధికారులు, ఉద్యోగులతో కలిసి పాల్గొన్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 6:** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్లో సోమవారం సాయంత్రం ముస్లిం అధికారులు, ఉద్యోగులకు ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపవాసం విరమించి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో 'రంజాన్ తోహఫా' పంపిణీ కార్యక్రమాన్ని మండలాల వారీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి వెయ్యి జతల దుస్తులు వచ్చినట్లు వెల్లడించారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.సబ్ కలెక్టరేట్లో తొలిసారిగా ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అధికారులను సబ్ కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఫ్తి మొహమ్మద్ ఇమ్రాన్, మిర్యాలగూడ, మాడ్గులపల్లి తహసీల్దార్లు పి. శ్రీనివాస్, సరోజ పావని, డిప్యూటీ తహసీల్దార్లు చాంద్ పాషా, ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. అబ్బాస్, సబ్ కలెక్టర్ సీసీ ఎం.డి. అఫ్రోజ్, జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. జమాల్, ఆర్ఐ టీ. రామకృష్ణ, టీఎన్జీఓ అధ్యక్షుడు జానీ పాషా, పాత్రికేయులు ఖాజా హామీదుద్దీన్, ఎం.డి. అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి**

**రైతులతో కలసి కలెక్టరేట్ వద్ద ధర్నా**

జగిత్యాల: అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలో రేవంత్రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహించారు. రైతుల పంటకు తగిన ధర దక్కకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మొక్కజొన్నను మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంలో రైతులు సోమవారంపెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జీవన్రెడ్డి నాయకత్వం వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మొక్కజొన్న రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలపడానికి కలెక్టరేట్కు తరలివచ్చారు. రైతుల చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్రెడ్డి మాట్లాడారు. మొక్కజొన్న పంటకు తగిన ధర ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని జీవన్రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు పంట పండించి మార్కెట్కు తీసుకువస్తే ప్రభుత్వం సరైన విధంగా కొనుగోళ్లు చేయడం లేదని ÷ర్ అయ్యారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో మంచి వ్యవస్థ ఉండేదని జీవన్రెడ్డి ప్రస్తావించారు. మార్క్ఫెడ్ ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేసేవారని గుర్తుచేశారు. అలాగే గత పదేళ్లలో కూడా మార్క్ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిగినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ సర్కార్లో ప్రస్తుతం ఆ విధానం సరిగా అమలు కావట్లేదని విమర్శించారు. ప్రభుత్వం మళ్లీ మార్క్ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు జరుగుతుందని జీవన్రెడ్డి తెలిపారు.

## సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

### మస్జిద్ ఏ ఖుబా పాండంగాపురం ఇఫ్తార్లో రఘునాథ పాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందులని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సిఐ ఉస్మాన్ షరీఫ్ అన్నారు.సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోనీ పాండురంగాపురం రెండవ డివిజన్లో గల మస్జిద్ ఏ ఖుబా లో పాల్గొని ఆయన మాట్లాడారు. క్రమశిక్షణకు సహనంకు రంజాన్ మాసం ఎంతో పవిత్రతతో కూడుకున్నదని ఐదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ ప్రత్యేక తరావీహ్ నమాజు ప్రతి ఒక్కరు ఆచరిస్తూ అల్లాహ్ ను వేడుకుంటూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనమందరం నడుచుకుందామని ఆయన అన్నారు. ఇఫ్తార్ విందు అనంతరం నమాజు చేసుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఏ ఖుబా సదర్ (ప్రెసిడెంట్ ) ఫయాజ్ పూర్వ సదర్ అఫ్జల్మియా బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి సలీం మస్జిద్ మతపెద్ద గులాం రబ్బాని ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ నాయకులు షేక్ ఇబ్రహీం టైలర్ హుస్సేన్ భాయ్ ఇంటెలిజెన్స్ ఎస్ ఐ షేక్ రహీం కరాటే ఖాసీం జర్నలిస్ట్ జానిపాషా షేక్ రజిమ్ పోలీస్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## సోఫాల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

### భారీగా నష్టం సంభవించినట్లు అనుమానం

హైదరాబాద్:హైదరాబాద్ నగరంలోని ఫలక్నుమా ప్రాంతంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లో ఉన్న ఫర్నిచర్ వస్తువులు, సోఫాలు, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా అనే విషయంపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఫలక్నుమా ఫరూఖ్నగర్లోని బస్డిపో సమీపంలో ఉన్న సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటన్నే ÷ర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోఫాల తయారీ షాపులో మొదలైన మంటలు వేగంగా వ్యాపించాయి. అక్కడ ఎక్కువగా ఫోమ్, చెక్క సామగ్రి, ఫర్నిచర్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. సోఫాల తయారీ దుకాణంలో ప్రారంభమైన మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర చిన్న దుకాణాలకు కూడా వ్యాపించాయి. దీంతో అక్కడి వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కొన్ని దుకాణాల నుంచి వస్తువులను బయటకు తీసి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న వెంటనే ÷ర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు స్థానికులు కూడా మంటలను ఆర్పేందుకు సహకరించారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.